www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

సోమవారం 14, సెప్టెంబర్ 2024 పేజీలు: 04



## సంస్కృతి, సాంప్రదాయాలకు

# ప్రతీక దసరా

- పండగ రోజే నా జన్మదినం రావడం శుభ పరిణామం
- అవకాశం వచ్చింది.. శక్తికి మించి అభివృద్ధి చేశాను
- భాగ్యనగర్ పోస్ట్ పుస్తకాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:



తెలంగాణలో సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీక దసరా పండగ అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. దసరా రోజుననే నా జన్మదినం రావడం శుభ పరిణామమని ఈ నేపథ్యంలోనే భాగ్యనగర్ పోస్ట్ పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టడం మరింత ఆనందదాయకమని కొనియాడారు. ఎంవి రాఘవ రెడ్డి రచించిన భాగ్యనగర్ పోస్ట్ పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ చేసే అవకాశం నియోజకవర్గ ప్రజలు కల్పించడంతో శక్తికి మించి అభివృద్ధి చేశానని తెలిపారు. పండగ పూట భాగ్యనగర్ పోస్ట్ పుస్తక ఎడిటర్ రాఘవరెడ్డి వనపర్తికి చేరుకొని పుస్తకావిష్కరణ చేయడం అందుకు వనపర్తిలోని కవులు కళాకారులు సాహితీవేత్తలు ప్రజాప్రతినిధులు పాల్గొనడం మరింత తృప్తిని కలిగించిందని ఆనందం వ్యక్తం చేశారు. రాజా రామేశ్వర రావు గురించి ఆయన మాట్లాడుతూ వనపర్తికి రాజు అయినా ఆఫ్రికాకు అంబాసిడర్ అయినా మిగతా 2లో..

## వనపర్తిలో ఘనంగా దసరా

# వేడుకలు

- శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు చేసిన రాజ వంశీకులు రాజా కృష్ణదేవరావు, ఆరుద్ర రావు, చిన్నారెడ్డి, మేఘారెడ్డి



వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్‌న్యూస్:

వనపర్తి జిల్లా కేంద్రంలో శనివారం దసరా వేడుకలను పట్టణ ప్రజలు అత్యంత ఆడంబరంగా జరుపుకున్నారు. ఎన్నో ఏళ్లుగా సాంప్రదాయ బద్ధంగా రాజవంశీకులైన రాజాకృష్ణ దేవ రావు, ఆయన వారసుడు యువ రాజు ఆరుద్రరావులు పాలిటెక్నిక్ కళాశాల సమీపంలోని తమ నివాసంలో నవరాత్రుల పాటు ఉపవాస దీక్షలతో దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత విజయ దశమిని విజయ దశమిని పురస్కరించుకొని ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మెగారెడ్డిలతో పాటు పట్టణ ప్రముఖులు, భారీ ఎత్తున మిగతా 2లో..



## యాపర్ల స్కూల్‌కు ఎన్ఆర్ఐ రూ. 10 లక్షల విరాళం




వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

తమ గ్రామంలోని ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల అభివృద్ధి కార్యక్రమాలకు పది లక్షల విరాళం అందజేస్తున్నట్లు యాపర్ల గ్రామ వాస్తవ్యుడు, ఎన్ ఆర్ ఐ సూదిరెడ్డీ శ్రీహరి రెడ్డి ప్రకటించారు. పెబ్బేరు మండలంలోని యాపర్ల కు దసరా పండగ కోసం వచ్చిన ఆయనను హైస్కూల్ హెడ్మాస్టర్ పలుస శంకర్ గౌడ్, యాపర్ల పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీహరి రెడ్డి మాట్లాడుతూ దాదాపు నలభై ఐదు సంవత్సరాల కిందట తమ గ్రామంలో నిర్మించిన పాఠశాల శిథిలావస్థకు చేరడం చాలా బాధ కలిగించిందని అన్నారు. ఈ పాఠశాలలో చదువుకున్న ఒక పూర్వ విద్యార్థిగా మిగతా 2లో..









# వనపర్తిలో ఘనంగా దసరా వేడుకలు

(మొదటిపేజీ తరువాయి..)

ప్రజలు పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణానికి చేరుకొని అక్కడి నుండి డప్పు చప్పుళ్ళు, మేళ తాళాలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ప్రధాన వీధుల గుండా ఊరేగుతూ నల్లచెరువు దగ్గరికి వెళ్లారు. అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షమీ వృక్షానికి వారు ప్రత్యేక పూజలు చేసి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. షమీ పత్రిని ఒకరికొకరు ఇచ్చుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ఏఐపిసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లేల ఆదిత్య రెడ్డి, మునిసిపల్ చైర్మన్ మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, టెలికం బోర్డు మెంబర్ తైలం శంకర్ ప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ, మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ బి. కృష్ణ, కౌన్సిలర్ లు బ్రహ్మం చారి, సత్యం సాగర్, నక్క రాములు యాదవ్, జయసుధ మధు గౌడ్, లక్ష్మీ రవి యాదవ్, విభూది నారాయణ, చంద్ర కళ ఎల్ఐసి కృష్ణ, సుమిత్ర యాదగిరి, సత్యమ్మ శరవంద, నందిమల్ల భువనేశ్వరి శ్యామ్, జంపన్న యాదవ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధ్యార పోగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబుకు పరామర్శ

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:** వనపర్తి పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు ను ఏఐపిసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి పరామర్శించారు. బైక్ పై వెళుతూ ప్రమాదవశాత్తు కింద పడి కాలుకు ఫ్రాక్చర్ కావడంతో శస్త్ర చికిత్స అనంతరం తన నివాసంలో విశ్రాంతి పొందుతున్నాడు. విషయం తెలిసిన ఆదిత్య రెడ్డి వెంటనే ఆయన నివాసానికి వెళ్లి కృష్ణ బాబును పరామర్శించి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కోట్ల రవి జిల్లెల ప్రవీణ్ రెడ్డి నాగార్జున్ రాగి అక్షయ్ కుమార్ చరణ్ రాజు ఎండి. ఇర్ఫాన్ వెంకటేష్ రవి తదితరులు పాల్గొన్నారు.



# యాపర్ల పాఠశాలలకు ఎన్ఆర్ఐ రూ. 10లక్షల విరాళం



(మొదటిపేజీ తరువాయి..)

దీనితో పాటు ప్రాథమిక పాఠశాల భవనాన్ని కూడా పటిష్ట నిర్మాణం చేపట్టడానికి విద్యార్థుల, ఉపాధ్యాయుల బోధనా అవసరాల సామాగ్రి కొనుగోలు కోసం నావంతుగా సహకారం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే హై స్కూల్ లో దాదాపు మూడు లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు శ్రీహరి రెడ్డి చెప్పారు.రెండు పాఠశాలలకు సంబంధించి అభివృ ద్ధి పనులు,సామాగ్రి కొనుగోలు దశల వారిగా కొనసా గించాలని హెడ్మాస్టర్ లను కోరారు.విద్యార్థుల గూర్చి ఆయన మాట్లాడుతూ చెడు వ్యసనాలకు లోను కాకుం డా గొప్పగా చదువు కోవాలని హితవు పలికారు.ఈ విద్యా సంవత్సరం పదవ,ఏడవ తరగతిలో మొదటి మార్కులు సాధించే వారికోసం ముందుగానే గోల్డ్ కైన్స్ అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో లైబ్రరీ గదిని గ్రామ పెద్ద సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభిం చారు. ఇదే గ్రామానికి చెందిన దాతలు సూగూరు సత్యనారాయణ పదవ తరగతి పిల్లలు చదువుకోవడా నికి స్టడి చైర్లు అందించగా, ముంత శ్రీనివాస్ యాదవ్ విద్యార్థులందరికీ రెండు జతల ఏక రూప దుస్తులను ప్రకటించారు.గ్రామస్తులైన విజయ కుమార్ 10వేలు, డా.యాదగిరి 5వేల రూపాయలు గ్రంథాలయ పుస్తకాలకు అందజేశా రు. గ్రామ వినాయక యువజన సంఘం వారు15 వేల రూపాయలు ప్రకటించారు. దాతలను హెడ్మాస్టర్ పలుస శంకర్ గౌడ్,ఉపాధ్యాయులు మైనోద్దీన్ ఈశ్వర్ రెడ్డి,శ్రీధర్ తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుగ్గిళ్ళ రామ్ రెడ్డి, ఎస్.నరేందర్ రెడ్డి, విక్రమ్ గౌడ్, గోకారి, ఆర్‌డిఎస్ నిర్వాహకురాలు చిన్నమ్మ థామస్, గాయకుడు ఎం.ఎ.సత్తార్, స్వరాజ్యం బాబు రెడ్డి, బైరోజు చంద్ర శేఖర్ మున్నగువారు పాల్గొన్నారు.







## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక దసరా పండగ

(మొదటిపేజీ తరువాయి..)

ఎంపీ అయినా నా విగ్రహాలు మాత్రం ఎక్కడా పెట్టొద్దని తన వీలునామాలో రాశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో కోట్ల వెంకటేశ్వర రెడ్డి కాశన్న కిరణ్ కుమార్ భాస్కరరావు బలరాం వనపట్ల సుబ్బయ్య నారాయణరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్ కౌన్సిలర్స్ నాగన్న యాదవ్ కంచె రవి తిరుమల్ నాయకులు నందిమల్ల అశోక్ గంధం పరంజ్యోతి గులాం ఖాదర్ ఖాన్ జోహేబ్ హుస్సేన్ ఇమ్రాన్ జహంగీర్ మాణిక్యం కృష్ణవేణి స్టార్ రహీం సూర్యవంశపు గిరి హేమంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం సానుభూతిపరురాలు ఉమాదేవి అకాల మృతి

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 13-నేటి ఫోకస్‌న్యూస్:** సిపిఎం పార్టీ సానుభూతిపరురాలు డి ఉమాదేవి శనివారం సాయంత్రం అనారోగ్యంతో డాక్టర్ నాగరాజు హాస్పటల్లో చికిత్స పొందుతూ మరణించారు. మరణించిన వార్త వినగానే సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ , సిఐటియు జాతీయ కోశాధికారి ఎం సాయిబాబా సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల చైర్మన్ గొల్లపూడి జగదీష్, అర్జున విద్యాసంస్థల చైర్మన్ ఎం.వి చౌదరి, ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థులు మేక ఈశ్వరయ్య , రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, సీపీఎం పట్టణ కార్యదర్శి లో బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, మండల కార్యదర్శి ఉద్దనపల్లి నాగేశ్వరావు , కే హెచ్ ప్రసాద్, మన్నెం జవహర్ రెడ్డి, తొంపాటు సీపీఎం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు కొత్తగూడెంలోని వారి నివాస%శీ% వద్దకు చేరుకొని ఉమాదేవి భౌతిక కాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్



మాట్లాడుతూ కామ్రేడ్ ఉమాదేవి మరణ వార్త వినగానే దిగ్భ్రాంతికి లోనయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి ఉద్యమంలో మా తరం నాయకులు పనిచేసిన సందర్భంలో ఉమాదేవి , ఇంట్లోనే విద్యార్థి ఉద్యమ కేంద్రం నడిచేదని, అన్ని రకాలుగా ఎస్ఎఫ్ఐ సంఘం నిర్వహించే కార్యక్రమాలకి అండగా నిలబడి సహకరించే వారనీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి నాయకులు సిపిఎం పార్టీ నాయకులు ప్రముఖులు వచ్చి ఘనంగా నివాళులు అర్పించారని తెలిపారు.



## విజయదశమి రైతు సోదరుల, ప్రజల జీవితాల్లో సంతోషాన్ని నింపుతుంది

**రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ, అక్టోబర్ 13-నేటి ఫోకస్‌న్యూస్:**





విజయదశమి, దసరా పర్వదినం తెలంగాణ రాష్ట్ర ప్రజల, రైతు సోదరుల జీవితాల్లో సంతోషాన్ని నింపుతుందని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. దసరా సందర్భంగా శనివారం కొత్వాల పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం పెద్దమ్మతల్లి కి, సూరారం నర్సమ్మతల్లి కి, పాత పాల్వంచ లోని మైసమ్మతల్లి దేవాలయాల్లో పూజలు జరిపారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. గత 9 రోజులుగా దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు జరుపుకొని, దసరా పండుగ రోజు ప్రజలందరూ తమ కుటుంబసభ్యులతో ఆనందంగా, ప్రశాంతంగా గడపాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, బానోత్ బాలాజీ, గంధం నర్సింహారావు, కామచారి, చౌగాని పాపారావు, జామ్లా, శంకర్, భావ్ సింగ్, జక్కుల, మసనం శరత్, వంగా రమేష్, కిరణ్ , తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా





**కొత్తగూడెం, అక్టోబర్ 13-నేటి ఫోకస్‌న్యూస్:** పట్టణంలోని రైటర్ బస్తిలో విజయదశమి పండుగను పురస్కరించుకొని సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన జమ్మి పూజలో ఎమ్మెల్యే కూనం నేని, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సృష్టిలోని జీవులకు బాధలు పెరిగినప్పుడు, లోకంలో పాపం హద్దు మీరినప్పుడు, దుష్టులను శిక్షించి, శిష్టులను రక్షించడం కోసం జీవుల రూపంలో అవతరించి దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ చేస్తూ ఉంటారన్నారు. ఇతరులకు హాని కలిగించకుండా మంచి చేసే గుణం మనుషుల్లో అలవర్చుకోవాలని అన్నారు. సమాజంలో మన కళ్ళ ముందు కౌరవులు పాండవుల పాత్రలు ఎలా ఉన్నాయో అందరికీ తెలుసని, మనిషి పరివర్తన చెందాలని వారి గుణాల్లో మార్పు రావాలని, అందరూ ఏకతాటిపైకి వచ్చి సమైక్యంగా దేశ సంప్రదాయాన్ని కాపాడుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, కాంగ్రెస్, సిపిఐ నాయకులు, అనుబంధ నాయకులు పాల్గొన్నారు.



## అమ్మవారి పూజలో మల్లు అమ్మ

**అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై చల్లగా ఉండాలి**

**మల్లు నందిని విక్రమార్క**

**బోనకల్, అక్టోబర్ 13-నేటి ఫోకస్‌న్యూస్:**



దేవి నవరాత్రులలో భాగంగా.. అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క తెలిపారు. బోనకల్ గ్రామంలో ఆదివారం నాడు దేవి నవరాత్రి ఉత్సవాలలో, అమ్మవారి ప్రత్యేక పూజలు ముఖ్యఅతిథిగా పాల్గొని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజలపై చల్లగా ఉండాలని కోరడం జరిగిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, భట్టి అభిమానులు పాల్గొన్నారు.

# ఫోకస్ అంతా.. తుమ్మల యుగేందర్ పైనే!

## సాదాసీదాగా రైతులతో.. తుమ్మలంటే.. తుమ్మలే .. తండ్రికి తగ్గ తనయుడు



అశ్వరావుపేట, అక్టోబర్ 13-నేటి ఫోకస్‌న్యూస్:

మంత్రి తనయుడు.. అంటే... హడావుడితో ఎప్పుడు బిజీగా గడుపుతూ తనకంటూ ఒక ప్రత్యేక సెటప్తో దర్శనమిస్తుంటారు. మంత్రికి తగ్గ.. హోదానే మెయింటినెన్స్ చేస్తారు. సోషల్ మీడియా వేగంగా వ్యాప్తి చెందుతున్నటువంటి నేటి రోజులలో.. సాదాసీదాగా" ఓ నేత వచ్చి" రైతుల పక్షంగా రైతులతో కలిసి కూర్చోవడం అందరిలో చర్చకు దారితీసింది. వివరాల్లోకి వెళితే.. అశ్వరావుపేట స్థానిక పట్టణంలోని పామాయిల్ అధికారులు నిర్వహించిన సభలో వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగేందర్ , సభనందు ప్రత్యక్షమై సభలో జనంతో కలిసి జనంలో.. స్టేజి కింద కూర్చొని, తన తండ్రి మాటలు తిలకిస్తూ సాదాసీదాగా కార్యకర్తలతో నాయకులతో రైతులతో కలిసి ప్రతి మాటను వినుకుంటూ చప్పట్లు కొడుతూ రైతులను ప్రోత్సహిస్తూ, చూసిన రైతులు పలువురు ఇంత సాదాసీదాగా తుమ్మల యుగేందర్ ఉండటం తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకోవడమేనని, తుమ్మలంటే.. తుమ్మలే అన్నట్టుగా జోరుగా చర్చ సాగింది. సభ జరుగుతున్న సందర్భంలోనూ.. అందరి చూపు తుమ్మల యుగేందర్ పైనే సాగిందంటే అతిశయోక్తి కాదేమో అని చెప్పుకోవచ్చు. అంగు ఆర్భాటాలకు పోతున్నటువంటి నేటి రోజులలో సాదాసీదాగా ఒక మంత్రి తనయుడు కనిపించడం అరుదుగా చూస్తూ ఉంటాం అలాంటి దృశ్యం ఈరోజు, కనిపించిందంటూ పలువురు మాట్లాడుకున్నారు. రైతుల సమక్షంలో రైతులతో కలిసి తుమ్మల యుగేందర్ కనిపించడం విశేషం అంటూ రైతులు పలువురు చర్చించుకున్నారు.



## అణగారిన వర్గాల సేనాని 'సాయిబాబా'

### సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా

కొత్తగూడెం, అక్టోబర్ 13-నేటి ఫోకస్‌న్యూస్:

అనగారిన వర్గాలను పోరాటం వైపు నడిపించిన సేనాధిపతి సాయిబాబా అని, ఆయన మృతి పౌరహక్కుల ఉద్యమానిక్ తీరని లోటని సీపీఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. పౌరహక్కుల సంఘం నేత ప్రొఫెసర్ సాయి బాబా మృతిపై ఆదివారం ఆయన స్పంది స్తూ సాయిబాబాది సాధారణ మృతికాదని కేంద్రం చేసిన హత్య అని ఆరోపించారు. 90శాతం అంగ వైకల్యంతో ఉన్న ఆయనపై నక్సలైటుగా ముద్రవేసి ఉపా చట్టం క్రింద ఏండ్ల తరబడి జైల్లో పెట్టి దుర్మార్గంగా వ్యవహరించిందని, అందువల్లే ఆయన ఆరోగ్యం పూర్తిగా క్షీణించి మృతిచెందారన్నారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సాయిబాబా పోరాడాడని, వికలాంగులకు, దళితు లకు, గిరిజనులకు, వెనుక బడిన వర్గాలకు అండ గా, వారి హక్కులకోసం పోరాడిన సాయిబాబా మృతి ప్రజా పోరాటాలకు తీరనిలోటని, ఆయన మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబసభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.



## జర్నలిస్టు సంఘం నేతకు మాతృ వియోగం

### నివాళులర్పించిన సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా

కొత్తగూడెం, అక్టోబర్ 13-నేటి ఫోకస్‌న్యూస్:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీయూడబ్ల్యూజె 143 జిల్లా అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు కళ్ళోజి శ్రీనివాస్ తల్లి కళ్ళోజి జయమ్మ (80) అనారోగ్యంతో కొత్తగూడెం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో అనారోగ్యంతో మృతి చెందారు. మృతదేహాన్ని వారి స్వగృహం లక్ష్మీదేవిపల్లి మండలం, హేమచంద్రపురంకు కుటుంబసభ్యులు తరలించారు. ఆమె మృతదేహాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబిర్ పాషా సందర్శించి మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. జయమ్మ మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, గేద్దాడు నగేష్, నేరేళ్ల రమేష్, రాజు, యెల్లావుల ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## మత సామరస్యాన్ని చాటిన నవరాత్రి ఉత్సవాలు



### ఉత్సవాల నిర్వహణలో యువకుల పాత్ర అభినందనీయం

### మున్సిపల్, జిపి, పోలీసు శాఖల పనితీరు భేష్

### సీపీఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా

### విద్యానగరులో మహాఅన్నదాన కార్యక్రనాన్ని ప్రారంభించిన సాబీర్ పాషా

కొత్తగూడెం, అక్టోబర్ 13-నేటి ఫోకస్‌న్యూస్:

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ ఆటపాటలు ప్రజల్లో ఉత్సాహాన్ని నింపటమే కాకుండా మత మతసామరస్యాన్ని చాటి చెప్పాయని సిపిఐ భద్రాద్రి జిల్లా ఎస్.కె సాబీర్ పాషా అన్నారు. నవరాత్రి ఉత్సవాలు ముగిసిన సందర్భంగా విద్యానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మంటపంలో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని సాబీర్ పాషా ప్రారంభించారు. తొలత దుర్గాదేవి విగ్రహాన్ని సందర్శించి ప్రజలకు, ఉత్సవ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాల



నిర్వహణలో యువత పాత్ర కీలకంగా నిలిచిందని, మంటపాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు నిరంతరం శ్రమించి ప్రజలను ఒకే తాటిపైకి తెచ్చారని అన్నారు, ప్రజల్లో ఆధ్యాత్మికతను పెంచేందుకు తమవంతు కృషిచేశారన్నారు. బతుకమ్మ, నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదేశాలు, సూచనమేరకు మున్సిపల్, గ్రామపంచాయతీ శాఖలు చేసిన ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని, అదేవిధంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ చేపట్టిన బందోబస్తు భేషుగ్గా ఉందని అన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రజలు, ప్రభుత్వ శాఖల అధికారులు కలిసి ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో వాసిరెడ్డి మురళి, పోలిన శీను, పిపి రాధాకృష్ణ, జి.నగేష్, వాసిరెడ్డి ప్రసాద్, రామారావు, కృష్ణమోహన్, చావా శీను, అమర్ నాథ్, భాగం మాధవరావు, నేరేళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో అధికారులు హాజరు కావాలి..

### కలెక్టర్ జితేష్ వి.పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 13-నేటి ఫోకస్‌న్యూస్:



14వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకా వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అం శాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజే యాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఆలపాటి రామును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

అశ్వరావుపేట, అక్టోబర్ 13-నేటి ఫోకస్‌న్యూస్:



అశ్వారావు పేట నియోజకవర్గ కేంద్రం లో సీనియర్ నాయ కులు ఆలపాటి రాము చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. అశ్వారావు పేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు వారి వెంట మాజీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి,తాళం సూరి,తగరం హరి,గంధం ఆనంద్ ఉన్నారు.